క్లుప్తంగా

నేడు కలెక్టరేట్‌కు బైక్ ర్యాలీ



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

మహేశ్వరం: మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి, ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, చంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మహేశ్వరం మండల కేంద్రం అంబేడ్కర్ విగ్రహం నుంచి కొంగర కలాన్ కలెక్టరేట్‌కు బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని 30 గ్రామ పంచాయతీలను ఫ్యూచర్‌లో విలీనం చేయాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల దృష్టికి ఇదే విషయాన్ని తీసుకెళ్తామని తెలిపారు. బైక్ ర్యాలీలో అన్ని గ్రామాల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల సభ్యులు పాల్గొని, జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మనోహర్, సుదర్శన్ యాదవ్, నర్సింహ యాదవ్, దత్తు, నర్సింహ గౌడ్, కృష్ణ, రవీందర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి

కందుకూరు: గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని లేమూరు మాజీ సర్పంచ్‌లు జంగిలి పరంజ్యోతి, ఢిల్లీ గణేశ్ సూచించారు. మండల పరిధిలోని లేమూరులో ప్రీమియర్ లీగ్ సీజన్ 10 క్రికెట్ పోటీలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ప్రథమ స్థానంలో నిలిచిన కేకేఆర్ జట్టుకు కాశంశెట్టి రాఘవేందర్ రూ.60 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎస్ఆర్‌హెచ్ జట్టుకు మాజీ సర్పంచ్ పరంజ్యోతి రూ.40 వేలు నగదుతో పాటు కప్పులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు స్నేహభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో స్థానికులు గుల్వి జైపాల్, నిర్వాహకులు సుకుమార్, కృష్ణ, శ్రీశైలం, మల్లేశ్, భాస్కర్, పవన్, సుధాకర్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



ముఖ్య అతిథులను సన్మానిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

షాబాద్: ఆధ్యాత్మికత చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీంభరత్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొమరబండ శ్రీ బుగ్గరామేశ్వరస్వామి దేవాయలంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రాంరెడ్డి, దేవాలయ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీరాం రెడ్డి, నర్సింలుగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మంగలి చెన్నయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబాష్ చంద్రబోస్, దేవాలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, రాణి, సునీత, మండల యూత్ అధ్యక్షుడు సురేందర్, నాయకులు యాదయ్య, మహేందర్‌గౌడ్, బుచ్చయ్య, పీసరి వెంకట్‌రెడ్డి, రాంచందర్ ఉన్నారు.

కార్మికులకు దుస్తుల అందజేత



దుస్తులు అందజేస్తున్న శ్రీనివాస్

కేశంపేట: శ్రీరామచంద్రుడిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మఫిషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్(పేపర్ శ్రీను) అన్నారు. మండల పరిధిలోని పుట్టోనిగూడ గ్రామంలోని దేవాలయం వద్ద ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణంలో శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కల్యాణం తర్వాత భక్తులకు దాతల సహాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని పంచాయతీ కార్మికులకు ఆయన దుస్తులు అందించారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు జర్పుల రాజునాయక్, మాజీ సర్పంచ్ జగన్‌నాయక్, ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవేందర్ యాదవ్, జర్నలిస్టులు శివకుమార్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్యాణం.. వైభోగం



పహాడీషరీఫ్: సీతారామస్వామి ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు

శ్రీరామనవమిని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గంలోని ఆలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం ఆదివారం కనుల పండువగా జరిగింది. ఉదయాన్నే ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో కల్యాణాన్ని జరిపించారు. పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు, ప్రజాప్రతినిధులు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు, ఒడిబియ్యం సమర్పించారు. ఈ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



జల్‌పల్లి శివరామాంజనేయస్వామి ఆలయంలో..



బడంగ్‌పేట్: రాములోరి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



మీర్‌పేట: జిల్లెలగూడ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో..



తుక్కుగూడ: బాసగూడతండాలో..



కందుకూరు: కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి, భక్తులు



కందుకూరు: మీర్‌ఖాన్‌పేటలో..



కందుకూరు: విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ రామాలయంలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు



మహేశ్వరం: అమీర్‌పేట్‌లో కల్యాణం జరిపిస్తున్న భక్తులు



మహేశ్వరం: కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



మీర్‌పేట: జిల్లెలగూడలో ఆవిర్భావ వేడుకలో పాల్గొన్న నాయకులు

ఊరూరా జెండా ఆవిష్కరణ

కందుకూరు: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకుడు బొక్క మాధవరెడ్డి, జిల్లా నాయకుడు జిట్టా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే గ్రామాల్లో కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థలతో పాటు ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ జెండా ఎగరాలని, అందుకు కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి పనిచేయాలని కోరారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లబోలు నర్సింహారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకుడు ఎగ్గిడి సత్తయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సురసాని భూమిరెడ్డి, యువ మోర్చా నాయకులు క్లాం సుధాకర్‌రెడ్డి, సామల దయాకర్ రెడ్డి, నర్సింహ, నవీన్, పాండు, ప్రవీణ్, రేవంత్, నరేందర్, ఢిల్లీ అనిల్, రామకృష్ణ, అనిల్, అభిలాశ్ పాల్గొన్నారు.



కందుకూరు: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

మీర్‌పేట: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రతీ గడపకు తీసుకెళ్లి వివరించాలని మీర్‌పేట–2 బీజేపీ అధ్యక్షుడు తులసి ముఖేశ్‌ముదిరాజ్ తెలిపారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ వద్ద ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆరు గ్యారంటీలు, ఇతర హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రజలంతా బీజేపీ పాలన కోరుకుంటున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని ముఖేశ్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు గాజుల మధు, సూల ప్రభాకర్, బాలకృష్ణ, రాఘవేందర్, రజిని, సత్తయ్య, తులసి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్‌రెడ్డి, కాశీరాం, మల్లేశ్, సిద్దాల శ్రీశైలం పాల్గొన్నారు.

ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జగదీశ్వర్, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి

చంపాపేట: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది ఏదీ లేదని విశ్రాంత రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ జగదీశ్వర్ అన్నారు. కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాల 32వ వార్షికోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి, విద్యావేత్త కొమ్మినేని వికాస్, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ లెక్కల కృష్ణారెడ్డి, డైరెక్టర్ సుధీర్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర విద్యార్థులతో పోలిస్తే వారిలో ఆత్మనూన్యతా భావం పోటు చేసుకుని చదువుపై ఆసక్తిని కోల్పోతారన్నారు. పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే భవిష్యత్‌లో అద్భుతాలు సృష్టిస్తారన్నారు. 2021–2024 వరకు పాఠశాలలో విద్యనభ్యసిస్తూ పదిలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లలితారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహ, శివప్రసాద్, వినయ్,మహేష్ పాల్గొన్నారు.

అండగా ఉంటా..

తుర్కయంజాల్: తుర్కయంజాల్ రెవెన్యూ సర్వే నంబర్ 240, 241, 242లోని ప్లాట్లు, ఇళ్ల యజమానులకు అండగా ఉంటానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం ప్లాట్ల యజమానులు ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన.. న్యాయ పరంగా పోరాటం చేయాలని, అందుకు అవసరమైన సహాయం చేస్తానని హామీనిచ్చారు. అదే విధంగా 40 ఏళ్ల క్రితమే లేఅవుట్ వేయడంతో ప్లాట్లుగా మారాయని, దీనిని రాజమ్మ తరఫు వారికి రిజిస్ట్రేషన్ చేయవద్దని తహసీల్దార్ సుదర్శన్ రెడ్డికి ఫోన్ ద్వారా సూచించారు.

ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఇబ్రహీంపట్నం: బాగాయత్ రామారావు జ్ఞాపకార్థం ఇబ్రహీంపట్నంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు వంద మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. నిర్వాహకులు బాగాయత్ నాగేశ్వరరావు, వైద్యులు పవన్‌కుమార్, రేఖ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

హయత్‌నగర్: సాంకేతిక విద్యలో అనేక మార్పులు వస్తుంటాయని, విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని తెలంగాణ విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి సూచించారు. పుస్తకాలతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే వెబ్‌సైట్‌ల సహాయాన్ని తీసుకోవాలని చెప్పారు. పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలోని తట్టిఅన్నారం శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హృదయ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది 484 మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ కల్పించామని, రూ.10 లక్షల వార్షిక వేతనంతో కంపెనీలు వారిని ఎంపిక చేసుకున్నాయని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వినయ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు



జెండా ఆవిష్కరణలో సీఐటీయూ నాయకులు

మంచాల: ఈ నెల 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని లోయపల్లి గ్రామంలో సీఐటీయూ అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బీటీ రణదీవే వర్ధంతిని పురస్కరించుకుని వారోత్సవాలు నిర్వహించారు. సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రణదీవే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐక్య పోరాటం నినాదంతో సీఐటీయూ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఆ సంఘానికి మొదటి అధ్యక్షుడిగా 1970లో రణదీవే ఎన్నికయ్యారని తెలిపారు. కార్మికుల సమస్యలు, వారి హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అలా పోరాడి తెచ్చుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడి, హక్కులను సాధించుకునే దిశగా పోరాడాలని సూచించారు. అప్పుడే రణదీవేకు నిజమైన నివాళి అని వివరించారు. వారోత్సవాల్లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాండు, సుధాకర్, వెంకటయ్య, వెంకటేశ్, లింగం, శేఖర్, శంకరయ్య, కృష్ణ, కుమార్, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ సాయి ఆప్టికల్స్‌లో సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆస్పత్రి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్య సహాయకులు కొౖట్ర మల్లేశ్, శ్రావణిల ఆధ్వర్యంలో 142 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 68 మందిని కంటి ఆపరేషన్ల నిమిత్తం పుష్పగిరి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో సిబ్బంది గీత, షబానా పాల్గొన్నారు.



ఆపరేషన్ నిమిత్తం పంపుతున్నవారితో వైద్య సహాయకుడు మల్లేశ్

వైభవంగా శిఖర ప్రతిష్ఠాపన



ఉత్సవాల్లో టాస్క్ సీఓఓ రాఘవేందర్‌రెడ్డి తదితరులు

కడ్తాల్: మండల పరిధి గానుగుమార్లతండాలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయంలో శిఖర ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలకు టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడుదశరథ్‌నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు మోత్యానాయక్, శంకర్‌నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బీక్యానాయక్, నర్సింహ, హన్మానాయక్, సేవ్యా, రాజు, మునేశ్, రమేశ్ ఉన్నారు.